# బాధితులకు అండగా ఉంటాం


వడ్డరబస్తీలో బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి

మలక్‌పేట: మూసీ పరీవాహక ప్రాంత ప్రజలను ఇబ్బందులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మూసారంబాగ్ డివిజన్ ఈస్ట్‌ప్రశాంత్‌నగర్, ఫ్రెండ్స్‌కాలనీ, వడ్డెరబస్తీ, శాలివాహననగర్ వాంబేకాలనీ, అంబేద్కర్ కాలనీలో బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. మూసీ సుందరీకరణ పేరుతో 40 ఏళ్లుగా ఉంటున్న పేదలను ఖాళీ చేయించడం తగదన్నారు. దొంగచాటున మార్కింగ్ చేసి, వాటిని తొలగించి బడాబాబులకు ధారదత్తం చేయాలనే ఆలోచన మానుకోవాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా జీఓ తీసుకురావడం సమంజసం కాదన్నారు. మూసీ బాధితులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ఆవుల ప్రవీణ్‌యాదవ్, నాయకులు లింగాల హరిగౌడ్, వంజరి వినోద్, గజానంద్, భరత్, రమణ్‌సింగ్, నవీన్‌రెడ్డి, దినేష్, రాంచందర్ పాల్గొన్నారు.

**మా ఎమ్మెల్యే బలాల అన్ని చేసిండు.. మీరు వెళ్లిపోండి..**

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్‌లో మూసీ పరీవాహక ప్రాంతాల్లో గురువారం పర్యటించిన బీజేపీ నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. మా కాలనీకి ఎందుకు వస్తున్నారంటూ అంబేడ్కర్ కాలనీవాసులు నిలదీశారు. మా కాలనీకి అవసరమైన సౌకర్యాలు, ఇళ్లు మా ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్ని చేసిండు. రోడ్లు, నల్లాలు వేయించాడు. మీరు వచ్చి మాకు చేసిదీ ఏముందంటూ బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి ప్రశ్నించారు.స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి కలుగజేసుకుని రోడ్లు, నల్లాలు అన్ని మీకు ఎంఐఎం పార్టీనే చేసిందంటూ మహిళలపై మండిపడ్డారు. అక్కడ నుంచి నాయకులు వెళ్లిపోగా.. స్థానిక బీజేపీ నాయకులు మహిళలను సముదాయించడానికి ప్రయత్నించగా వారిని కూడా మీరేం చేశారని వాగ్వాదానికి దిగడంతో మౌనంగా మరో ప్రాంతానికి వెళ్లిపోయారు.


బీజేపీ నాయకులను నిలదీస్తున్న స్థానికులు

# ట్రాన్స్‌జెండర్స్ ఆధార్ సెంటర్‌కు స్పందన


పేర్ల నమోదుకు వచ్చిన ట్రాన్స్‌జెండర్స్

చాదర్‌ఘాట్: ట్రాన్స్‌జెండర్స్ కోసం ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌కు విశేష స్పందన వస్తోందని వికలాంగులు, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ అన్నారు. మలక్‌పేటలోని ప్రధాన కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆధార్‌కార్డుల జారీ ప్రక్రియ ముగింపును గురువారంఆమె పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులలో దాదాపు 120 మంది ట్రాన్స్‌జెండర్స్‌కు ఆధార్ కార్డులు జారీ చేశామన్నారు. ఇంత మంది బయటకు వచ్చి గుర్తింపు కార్డులు తీసుకోవడం గొప్ప పరిణామం అన్నారు. త్వరలో వీరందరికీ స్కిల్ డెవలప్‌మెంట్‌లో ట్రైనింగ్ ఇచ్చి సమాజంలో వారికి గుర్తింపు కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం మన రాష్ట్రంలోనే నిర్వహించడం మన రాష్ట్రానికి దక్కిన గౌరవమన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన ఇతర రాష్ట్రాల అధికారులు మన డేటా అడుగుతుండటం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామర్ మేనేజర్ డాక్టర్ జయంతి, ట్రాన్స్‌జెండర్స్ కో ఆర్డినేటర్ ప్రీతి, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి పాత రోడ్డు పునరుద్ధరణకు చర్యలు


వినతిపత్రం ఇస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: పోచంపల్లి పాత రోడ్డు పునరుద్ధరణకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చర్యలు చేపట్టారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. పోచంపల్లి పాత రోడ్డు పునరుద్ధరణ కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆయన ఎంపీ లెటర్‌హెడ్‌తో క్రీడా వ్యవసాయ క్షేత్ర డైరెక్టర్ వినోద్‌కుమార్ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పోచంపల్లి పాత రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రహరీని తొలగించాలని కోరుతూ ఎన్‌ఓసీని అందజేయాలని కోరినట్లు తెలిపారు. ఈ రోడ్డు పునరుద్ధరణ జరిగితే సుమారు 30 గ్రామాలు, మన్సూరాబాద్‌లోని 100 కాలనీలకు సుమారు 10 కి.మీటర్ల మేర దూరం తగ్గి, జాతీయ రహదారిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ విషయమై ఎంపీ అటవీశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, అశోకప్ప, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# సదరన్ ట్రావెల్స్ ప్రారంభం


సదరన్ ట్రావెల్స్ ప్రారంభిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

చైతన్యపురి: ప్రముఖ ట్రావెల్ సర్వీస్ ప్రొవైడర్ సదరన్ ట్రావెల్స్ నూతన బ్రాంచ్‌ను దిల్‌సుఖ్‌నగర్‌లో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలోని ప్రయాణికులకు ప్రపంచస్థాయి ప్రయాణ సేవలను సదరన్ ట్రావెల్స్ అందిస్తుందని ఎంపీ అన్నారు. ఎల్లప్పుడు కస్టమర్ సంతృప్తి చెందేలా డొమెస్టిక్, ఇంటర్నేషనల్ టూర్ ప్యాకేజీలు అందిస్తున్నట్లు సదరన్ ట్రావెల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అపాటి అన్నారు. హోటల్ బుకింగ్స్, విమాన ప్రయాణ రిజర్వేషన్‌లు, సమగ్రమైన ట్రావెల్ సొల్యూషన్స్ అందించడానికి ఈఎంఐలతో సౌకర్యవంతమైన చెల్లింపు ఎంపికలను అందించటానికి కట్టుబడి కస్టమర్ల కలల సెలవులను ప్లాన్ చేసుకోవటం, బుక్ చేసుకోవటం సులభం అవుతుందని తెలిపారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, శ్రీదత్త గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ జి.పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

రంగారెడ్డి కోర్టులు: మహిళను హతమార్చిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. కోర్టు ఏపీపీ రఘు వివరాల ప్రకారం.. ఔటర్‌రింగ్ రోడ్డు రహదారిలో చెట్లకు నీళ్లు పట్టే ట్యాంకర్ డ్రైవర్ 2021 నవంబర్ 12న ట్యాంకర్ నింపుకునేందుకు దగ్గరలోని నీటి కొలనకు వెళ్లగా అందులో మహిళ మృతదేహం కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు మహిళను గుర్తించేందుకు పయత్నం చేసి విఫలం కాగా, నిందితుడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తుండగా ఇదే తరహా హత్య కేసులో నలగొండ జిల్లా చింతపల్లి పోలీసులు ఓ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారన్న విషయం తెలుసుకుని కోర్టు అనుమతితో షేక్ బడే మియా (24)ను అదుపులోకి తీసుకుని విచారించగా రూ.500 వందల కోసం మద్యంమత్తులో ఉన్న మహిళను బండరాయితో కొట్టి చంపేసి నీళ్లలో పడేసినట్టుగా ఒప్పుకున్నాడు. నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సాక్షులను విచారించిన రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీశ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

**మైనర్‌ను వ్యభిచారానికి ప్రేరేపించిన మహిళకు..**

రంగారెడ్డి కోర్టులు: మైనర్ బాలికను అపహరించి బలవంతంగా వ్యభిచారానికి ప్రేరేపించిన కేసులో మహిళకు జీవిత ఖైదుతో పాటు రూ. 2.96 లక్షల జరిమానా విధించారు. కోర్టు ఏపీపీ కోమలత వివరాల ప్రకారం.. హయత్‌నగర్ ఠాణాలో 2022 డిసెంబర్ 2న ఓ మైనర్ బాలిక తనను 2021లో తన తల్లి ఓ మహిళకు అమ్మేసిందని, సదరు మహిళ వరంగల్ ప్రాంతంలో నిర్బంధించి బలవంతంగా వివిధ ప్రాంతాలకు పంపించి వ్యభిచారం చేయించేదన్నారు. అందుకు నిరాకరిస్తుండడంతో తీవ్రంగా కొట్టి నిర్బంధించింది. ఎలాగో తప్పించుకొని హయత్‌నగర్ మండలం కుంట్లూర్‌లో తన అక్క ఇంటికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా, సదరు బాలికను వరంగల్ జిల్లాకు చెందిన బిడిగడ్డ సంధ్య(35) డబ్బుల కోసం పలు ప్రాంతాలకు వ్యభిచారానికి పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన రంగారెడ్డి జిల్లా 9వ అదనపు కోర్టు న్యాయమూర్తి హరీశ నిందితురాలికి జీవితఖైదు, బాధితురాలికి రూ. 12 లక్షల నష్టపరిహారం చెల్లించాలంటూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సిఫార్సు చేస్తూ తీర్పు ఇచ్చారు.

# శిథిలం.. గ్రంథాలయం

- వనస్థలిపురం లైబ్రరీలో వసతుల లేమి
- ఇబ్బందులు పడుతున్న పాఠకులు
- పట్టించుకోని అధికారులు



ఎన్జీవోస్ కాలనీలో రేకుల షెడ్డులో కొనసాగుతున్న గ్రంథాలయం

వనస్థలిపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులు మొదలు సీనియర్ సిటిజెన్స్ వరకు జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలకు వెళ్తుంటారు. అలాంటి గ్రంథాలయాలకు పాఠకుల ఆదరణ మెండుగా ఉన్నా వాటి నిర్వహణ లోపం, శిథిల భవనాలు, వసతుల లేమితో కునారిల్లుతున్నాయి. పలు చోట్ల గ్రంథాలయాలు మూత పడుతుండగా, మరికొన్ని చోట్ల నామమాత్రంగా నడుస్తున్నాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు శూన్యమని పుస్తక ప్రేమికులు వాపోతున్నారు.

**అధ్వానస్థితిలో..**

వనస్థలిపురం ఎన్జీవోస్‌కాలనీలోని శాఖా గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఈ గ్రంథాలయానికి ప్రజల ఆదరణ మెండుగా ఉన్నా ఇక్కడ సరైన భవనం, వసతులు లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రంథాలయానికి వనస్థలిపురంతో సమీపంలోని 60 కాలనీల నుంచి పాఠకులు వస్తుంటారు. 1991లో ఎన్జీవోస్‌కాలనీ సంక్షేమ సంఘం సమకూర్చిన రేకుల షెడ్డులోనే ప్రస్తుతం గ్రంథాలయం కొనసాగుతోంది. అయితే రేకుల షెడ్డు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. రేకులు అక్కడక్కడా పగిలిపోవడంతో వర్షాలకు నీరు వచ్చి విలువైన గ్రంథాలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. గ్రంథాలయానికి సరైన నీటి వసతి, టాయిలెట్లు తదితర సౌకర్యాలు లేకపోవడంతో పాఠకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.


గ్రంథాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలం

**స్థలం ఉన్నా నిర్మాణం జరగడం లేదు..**

శాఖా గ్రంథాలయం భవన నిర్మాణం కోసం హైదరాబాద్ సిటీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్జీవోస్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం భవన ప్రాంగణంలో 400 గజాల స్థలాన్ని గతంలోనే కేటాయించింది. ఇందుకు సంబంధించిన పత్రాలను సైతం జిల్లా గ్రంథాలయ సంస్థకు అందజేసింది. అయితే స్థలం కేటాయించి ఏళ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా భవన నిర్మాణం పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ప్రభుత్వాలు మారినా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు మారినా భవన నిర్మాణం విషయంలో ఎలాంటి పురోగతి లేదు.

**400 గజాల స్థలం ఉన్నా..**

ప్రస్తుతం గ్రంథాలయం ఉన్న రేకుల షెడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో కొన్ని ఏళ్ల క్రితమే గ్రంథాలయం భవన నిర్మాణం కోసం హైదరాబాద్ సిటీ ఎంప్లాయిస్ కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ తరపున ఎన్జీవోస్‌కాలనీలో 400 గజాల స్థలం ఇవ్వడం జరిగింది. భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని సంబంధిత అధికారులు చెప్పారు. కానీ పనులు జరగకపోవడం బాధాకరం -పీవీకే.సోమయాజులు, మాజీ ప్రధాన కార్యదర్శి, ఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం

**త్వరలోనే పనులు ప్రారంభిస్తాం..**

ఎన్జీవోస్ కాలనీలో గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం రూ. 1.80 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రాసెసింగ్ కూడా పూర్తయింది. పిల్లర్ల నిర్మాణం కోసం మట్టి నమూనాలను పరీక్షకు పంపించడం జరిగింది. పనులు చేపట్టడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈ నెలాఖరులోగా గ్రంథాయం భవన నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయి. -మనోజ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

## రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.35, వంకాయ రూ.40, బెండ రూ.65, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.55, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23 క్యారెట్ రూ.45, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.45, గోకరకాయ రూ.50, దోసకాయ రూ.35, సొరకాయ రూ17, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.09, చిలుకడ దుంప రూ.65, బీట్‌రూట్ రూ.31, కీర రూ.24, బీన్స్ రూ.105, క్యాప్సికమ్ రూ.70. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

## ఉపాధ్యాయుల వివరాల సేకరణ

చాదర్‌ఘాట్: వచ్చేనెలలో జరిగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కులగణన సర్వేకు ఉపాధ్యాయుల ఆధారాలు సేకరిస్తున్నట్లు మలక్‌పేట సర్కిల్–6 డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్–6లో ఉన్న పాఠశాలలు, ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తున్నామన్నారు. అదే విధంగా ప్రధానోపాధ్యాయులకు సర్క్యులర్ ఇచ్చి ఆధారాలు ఇవ్వాలని చెప్పడం జరిగిందని సర్కిల్–6 పరిధిలో దాదాపు 30 పాఠశాలలు ఉన్నాయని ఉపాధ్యాయుల వివరాలు 25వ తేదీలోపు పంపిస్తామన్నారు.

## మూడో అంతస్తు నుంచి పడి వ్యక్తి మృతి

నాగోలు: మూడవ అంతస్తు నుంచి పడి ఓ వ్యక్తి చెందిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ఉత్తరప్రదేశ్, గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందిన గణేష్(19) సొంత గ్రామానికి అఖిలేష్, అజిద్, మజ్ను కలిసి నగరానికి వచ్చి ఎల్‌బీనగర్ చింతల్‌కుంట ఎల్‌పీటీ మార్కెట్ వెనుక వైపు సిల్క్ టవర్ బిల్డింగ్ పంని చేస్తూ అదే భవనంలోని మూడవ అంతస్తులో ఉంటున్నారు. ఈ నెల 22 రాత్రి అందరూ కలిసి మద్యం తాగారు. కూరగాయలు తీసుకురావాలని గణేష్‌కు డబ్బులిచ్చి పంపారు. కానీ.. గణేష్ మళ్లీ మద్యం తాగి వచ్చాడు. అందరూ భోజనం చేసి పడుకున్నారు. మద్యం మత్తులో ఉన్న గణేషఅర్ధరాత్రి మూడవ అంతస్తు నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్నేహితులు నాగోలులోని ఓ హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే గణేష్ మృతి చెందినట్లు నిర్ధారించారు.

## బైక్ ఢీకొని వృద్ధుడికి గాయాలు

చైతన్యపురి: గుర్తు తెలియని బైక్ ఢీకొట్టడంతో ఓ వృద్ధుడు గాయపడిన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నాగోలు న్యూ అజయ్‌నగర్ కాలనీలో నివసించే చుండూరి కాళీదాస్ (68) బుధవారం సాయంత్రం భార్య రమాదేవితో కలిసి మెట్రోలో నగరంలోకి వెళ్లాడు. రాత్రి 10 గంటల ప్రాంతంలో చైతన్యపురిలో దిగి తమ బైక్ వద్దకు నడుచుకుంటూ వెళుండగా అదే సమయంలో ఓమ్ని ఆసుపత్రి వైపు నుంచి వేగంగా వచ్చిన బైక్ కాళీదాసును ఢీకొట్టడంతో తలకు తీవ్రంగా గాయమైంది. హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా కాళీదాసు మెదడులో రక్తం గడ్డటంతో కోమాలో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఇసుక లారీల ఉచిత పార్కింగ్‌కు కృషి

**ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: ఇసుక లారీలు ఉచితంగా పార్కింగ్ చేసుకునేలా కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల వినతి మేరకు గురువారం ఇసుక అడ్డా వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గతంలో జాతీయ రహదారి పక్కన ఇసుక లారీల అడ్డా ఉండేదని, సమీప కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆటోనగర్‌లోని సువిశాల స్థలంలో ఉచితంగా పార్కింగ్‌కు నాటి మంత్రి కేటీఆర్ చొరవతో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు పార్కింగ్‌కు అవకాశం ఇచ్చిందని, దీంతో ఇసుక లారీల యజమానులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్యామ మల్లేష్, కొప్పుల విఠల్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, నాగరాజు, ఇసుక లారీ అసోసియేషన్ నేతలు ఎండీ సలీం, జగదీష్‌యాదవ్, సందీప్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, నర్సి వెంకన్న, మీసం యాదగిరి పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

సైదాబాద్: దీపావళి పర్వదినం మరుసటి రోజు సైదాబాద్‌లో సంప్రదాయబద్ధంగా సదర్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్ అన్నారు. గురువారం సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సదర్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లను సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదర్ ఉత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనీకుమార్ యాదవ్ నిర్వహిస్తున్న సదర్ వేడుకల్లో పాల్గొంటున్న సీఎం రేవంత్‌రెడ్డి సదర్ ఉత్సవంపై సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్ యాదవ్, బత్తుల మహేందర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సుధాకర్ యాదవ్, కృష్ణయాదవ్, సంతోష్ యాదవ్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్

లింగోజిగూడ: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు.ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కాలనీ సీనియర్ సిటిజన్ ఫోరం, గడ్డిఅన్నారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఆధ్వర్యంలో రాఘవేంద్రనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, హరినాథ్ బాబు, యాదిరెడ్డి, బుచ్చిరెడ్డి, వైద్యులు సంతోష్, భార్గవి, సింధు, చంద్రమోహన్ పాల్గొన్నారు.అనంతరం ఆయన హయత్‌నగర్ హిందూ శ్మశాన వాటికలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

# భారతి అల్ట్రాఫాస్ట్ సిమెంట్‌తో నిర్మాణం వేగవంతం


మేస్త్రీలకు బహుమతులు అందజేస్తున్న భారతి సిమెంట్ ప్రతినిధులు

హస్తినాపురం: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్ 'ఫైవ్‌స్టార్' గ్రేడ్ తెలంగాణలో విడుదల చేసిందని ఆ సంస్థ టెక్నికల్ ఇంజినీర్ భద్రి తెలిపారు. గురువారం హస్తినాపురంలోని జిల్లా పరిషత్ రోడ్డులోని భవానీ స్టీల్ ట్రేడర్స్, స్టీల్ షాపులో తాపీమేస్త్రీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. ముఖ్యంగా స్లాబులు పిల్లర్లు, బ్రిడ్జీలు రహదారులకు సరైన ఎంపిక అన్నారు. వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందిస్తామని స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన ఇంజినీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయ పడతారన్నారు. ఈ సమావేశంలో డీలర్ సురేందర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## నీటి బకాయిలకు వన్ టైం సెటిల్‌మెంట్


శ్రీనివాస్ రెడ్డి, 11వ డివిజన్ జీఎం

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జలమండలి10, 11వ డివిజన్ల పరిధిలోని నీటి బకాయిదారులకు వన్ టైం సెటిల్‌మెంట్ అవకాశం కల్పించారు. ఈ నెల చివరి వరకు బిల్లులు చెల్లించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు వెల్లడించారు. 11వ డివిజన్‌లో 11531 మంది రూ.19 కోట్లు, 10వ డివిజన్‌లో 24,968 మంది రూ.30 కోట్ల బకాయిలు ఉన్నట్లు వెల్లడించారు. జలమండలి కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 11,10వ డివిజన్ల జీఎంలు శ్రీనివాస్‌రెడ్డి, బలారాం నాయక్ తెలిపారు.

## అక్రమ వసూళ్లను నివారించాలి


వినతిపత్రం ఇస్తున్న లారీల యజమానాలు

వనస్థలిపురం: రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో అక్రమ వసూళ్లను నివారించాలని రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి టీజీఎండీసీ నూతన ఎండీ సుశీల్‌కుమార్ వినతిపత్రం ఇచ్చారు. ఇసుక రీచ్‌లలో కాంట్రాక్టర్లు చేస్తున్న అక్రమ వసూళ్లతో లారీ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వసూళ్ల నివారణకు సంబంధించి కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే ఇసుక లోడింగ్ చేసే విధానాన్ని అమలులోకి తీసుకు రావాలని వినతిలో కోరారు.

## పనుల పరిశీలన


డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న పవన్‌కుమార్

నాగోలు: కాలనీలో డ్రైనేజీ సమస్యలు రాకుండా జలమండలి అధికారులు కృషి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. గురువారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ వాటర్ ట్యాంక్ పక్కన వేస్తున్న నూతన డ్రైనేజీ లైన్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలనీలో డ్రైనేజీ లైన్‌ను లెవెల్స్ చూసుకుని వేయాలని, మళ్లీ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుందర్ నారాయణ, సత్యనారాయణ, తోట మహేందర్ యాదవ్, గట్టు మహేష్, నరసింహ, దయాకర్ పాల్గొన్నారు.

## బీసీల సదస్సును విజయవంతం చేయాలి

నాగోలు: బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే తెలంగాణ బీసీల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ నిరంజన్, బీసీ రాష్ట్ర నాయకులు ఆర్. కృష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఎన్. బాలమల్లేష్, టి. వెంకట రాములు పాల్గొంటారన్నారు. బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, విద్యా, వైద్య రంగాల్లో వెనుకబడి తీవ్ర అన్యాయానికి గురవుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలపై అవలంభిస్తున్న విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు.



## కుర్మగూడలో సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

చంచల్‌గూడ: అభివృద్ధితో పాటు దేశ భద్రత ప్రధాన ధ్యేయంగా బీజేపీ పార్టీ ముందుకు సాగుతుందని మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ అన్నారు. గురువారం కుర్మగూడలో ఆయన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ప్రపంచం ఏ పార్టీకి లేనంత సభ్యత్వం కేవలం బీజేపీకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, దశరథ లక్ష్మీ, నాగరాజు, అజయ్, యోగి, ప్రేమ్ పాల్గొన్నారు.

## నిశ్చితార్థం వేడుకలో ప్రముఖులు


నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ ఈటల

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల సురేందర్‌రెడ్డి కుమార్తె జాన్వీ- యశ్వంత్‌రెడ్డి నిశ్చితార్థం నాగోలు దేవకీ కన్వెన్షన్‌లో జరిగింది. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్ సంకేపల్లి సుధీర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మొగిళ్ల రాజిరెడ్డి, పాశం రాంరెడ్డి, పాల్వాయి స్రవంతి, సామ రంగారెడ్డి, బసవరాజు శ్రీనివాస్ కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.